Regd No. M. 3289 | విడిప్రతిక అణా | Regd No. N. 45

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ ౧౦ ౨ (బ్రి. | మే ౨౦ వ తేది ౧౯౩౭ గురువారము | అర్ధసం॥ చందా ౩

సంపుటము ౧౨ | త్రూపుబజారు, హైదరాబాదు - దక్కన్. | సంచిక ౪

శా. శ. ౧౮౫౯ — శ్రీ ఈశ్వర సం॥ వైశాఖ శు॥ ౧౦ గురువారము — ౧౩౪౬ ఫసలీ ౧౩౪౬ ఫ.

గత యిరువైయేండ్లు ప్రపంచమంత నేకమార్పులుగలిగినకాలము. అందుమన భారతదేశము నూతనతత్వముల నెన్నిటినో తక్కిన దేశములతోపాటు యెదుర్కొనుచునే యున్నది. ఆధునికునకు మార్పుకంటెను, సంస్కరణముకంటెను ఎక్కువ ప్రేమికలదు? ఈకాలములోనివారు, ప్రాతపద్ధతులుపోయి, క్రొత్తపద్ధతులు ఇప్పుడు వచ్చినాయని చూచుచునే యున్నారు. మనమందరము ఒకవైపు నడుస్తూఉండవలెను. మనమంటనే కొంత ఉపయోగకరమైనపని చేస్తూఉండవలెను. ఇట్లే వాలుగైదు సంవత్సరములనుండియు మనప్రయోగాలు చాల నెమ్మదిగా సాగెను. కాని "చదువుకున్న వాళ్లకు ఉద్యోగములుండాలి. చదువుకున్నవాళ్లు ఉద్యోగానికి పనికిరావాలి" అనే ఆందోళనలతో నిండియున్నది. రాజకీయవేత్తలు, విద్యాధికులు సంస్కర్తలు తీవ్రమైన ఆతురతతో ప్రస్తుత విద్యావిధానతత్వమును మొదలంట పరిశోధించుచునే యున్నారు. ఆంధ్రా విశ్వవిద్యాలయము, అంతర్విశ్వవిద్యాలయసంఘము కేంద్రప్రభుత్వ విద్యావిషయకాలోచనసంఘము మరియు నేకవిద్యాసంస్థలు ఏకగ్రీవముగా కనిపెట్టినట్టి యంశమేమనగా:—"మనదేశమందు ప్రస్తుతవిద్యావిధానము తప్పుదారిలోనున్నది. ఈయవస్థనుగానున్న తప్పును సవరించితేగాని మనవారికి క్షేమము చేకూరదు" అని వెల్లడించియున్నారు. ప్రవేశమునకు నిర్బంధము:—విశ్వవిద్యాలయములలోనికి విద్యార్థులు విశేషముగ ప్రవేశించకుండా ఆటంకము కలుగకేయవలెనని కొందరు సూచించిరి. ప్రస్తుత విద్యావిధానమును పూర్తిగ ప్రక్షాళించ ప్రయత్నించుట సాహసము. ఇది సంధికాలావస్థలోనికివచ్చి, భిన్నభిన్నమై, ఎప్పుడెప్పుడా అంతరించుటయని చూస్తున్నది. అట్టి తావస్థలో ప్రాతవ్యక్తికి న్యాయమార్గావలంబన ప్రయత్నము సహజమేమో! అప్పుడు మనము రెండు సంగతులు పరిశీలించవలెను - భూప్రపంచములో బయలుదేరిన విశ్వవిద్యాలయ ప్రభావమో లేక అన్యదేశపుపాలనముల నుండినదియు, ముఖ్యముగా నీ క్రింది సందర్భము లేర్పడినవి.

(1) భారతీయ విశ్వవిద్యాలయములు అనర్హులగుటచే నిండిపోయినవని, (2) భారతదేశములో విశ్వవిద్యాలయ ప్రవేశపు పరతులు ఎక్కువ కఠినమగుట, విద్యావిధానము బాగుపడినట్లయితే చదువుకున్నవారికి నిరుద్యోగసమస్య లేకుండా చేయుటకుసు సమయమేర్పడెనని తెల్పుచున్నారు. (భారతదేశములో 1933, 34 సం॥రంలో విద్య" అనుదానిలో 21 పేజి చూడుడు) నక్రమ్రాక మిటివారుకూడ ఆదేశములోనున్నారు. అట్టిసలహానే ఇచ్చియున్నారు. ఎట్టిసలహావలన విశ్వవిద్యాలయ విద్యార్థులసంఖ్య జాసంతతగ్గిపోవునో అట్టిదానినే పూర్చించియున్నారు. విశ్వవిద్యాలయములవారు విద్యార్థుల ప్రవేశమునకు యెక్కలిగా ఆటంకపర్చవలెననియు: ఇంటరుపరీక్షలోగాని, మెట్రిక్యులేషను పరీక్షలోగాని సాధారణముగ 3వ తరగతిలో జయముపొందినవారికి విశ్వవిద్యాలయములలోనికి ప్రవేశాధికారమొసంగరాదనియు సలహానిచ్చియున్నారు. (రిపోర్టు 304-2-5 పేజీలు చూడుడు) మరియు భారతీయవిద్యావిషయక సలహాసంఘమువారు సైతమీయుపాయ

ప్రస్తుతవిద్యాధికుల నిరుద్యోగసమస్య

విశ్వవిద్యాలయ సంస్కరణము—ఆర్థికాభివృద్ధి

ఢిల్లీ, హిందూకాలేజీ, ప్రిన్సిపాలు యస్.వి. ధడానిగారు

బలపర్చుచూ వసతులను హెచ్చుచేయుటవలన విశ్వవిద్యాలయములోనికి ప్రవేశించువిద్యార్థుల సంఖ్య తగ్గింపగలుటనుగూర్చి అంతర్విశ్వవిద్యాలయసంఘమువారి సభ సాయముననై వ్రాసిరి. ఆవిషయమే యీమధ్య సదరు విశ్వవిద్యాలయసంఘమువారు చర్చించిరి. పర్యవసానమెట్లుండునో చూడవలసియున్నది

గ్రేటుబిటను—భారతదేశము:—పనికిమాలినసరకులను బాగుపరచి పనికివచ్చునట్లు చేయు ప్రాథమిక బాధ్యత విశ్వవిద్యాలయములవారిదై యుండవలెను. వారు విద్యార్థులనులోనికి చేర్చుకొని నిర్బంధించు సాధనములకొరకు వెదకుట, వారి విద్యావిధానమును బాగుపర్చుటకు తోడ్పడునా? అందువలన నిరుద్యోగసమస్య తీరునా? పట్టభద్రుల నిరుద్యోగ సమస్యాందోళన మనదేశములోనే కాదు ఇటుమధ్య జర్మనీ, జపాను దేశములలో కూడనిదియేగోల "మాంఛెస్టరుగార్డియను" పత్రికలోనొకరు బ్రిటిషువిశ్వవిద్యాలయముల పట్టభద్రులకుకూడా నిరుద్యోగబాధ కలిగెనని వ్రాసియున్నారు. కాని విద్యార్థులు బ్రిటిషు విశ్వవిద్యాలయములలోనికి విశేషముగా ప్రవేశించకుండా షరతులను విధించవలెనని విశ్వవిద్యాలయాధికారులను వారుఎట్టి సలహానిగాని యివ్వియుండలేదు. తరచుగా మన భారతీయ విశ్వవిద్యాలయములను బ్రిటిషువిశ్వవిద్యాలయములను పోల్చిచూచుట అలవాటయియున్నది. "బ్రిటిషు విశ్వవిద్యాలయముల గ్రాంట్సుకమిటీ" యొక్క 1934-35 సం॥ర పురిపోర్టున్ను, "భారతదేశములో విద్య 1933-34" అనువదిన్ని యీసందర్భములో ఉపయోగకరములుగా నుండును.

గ్రేటుబిటనులో (ఐర్లాండు లేక) 16 విశ్వవిద్యాలయములుగలవు. అందలి మొత్తము విద్యార్థులసంఖ్య 64,050, వీరిలో 50 638 గురు పూర్తిగా దినమంతయు చదువుకొను విద్యార్థులును, 13 412గురు దినములో కొంతభాగము మాత్రము చదువుకొనువారును అయియున్నారు. మన దేశములోను 16 విశ్వవిద్యాలయములు గలవు. అయినా విద్యార్థులసంఖ్య 1,06,190 అయియున్నది. మనదేశములో మెట్రిక్యులేషనుపరీక్ష గాని, యస్.యస్.యల్.సి. పరీక్షగాని వ్యాప్తయినతరువాత పట్టపరీక్షకు 4 సం॥రములుచదువవలెను. అయినచో గ్రేటుబ్రిటనులో 3 సం॥రములలో పూర్తి ఆగును. ఈయాదేండ్లలో మన దేశములో అన్ని విశ్వవిద్యాలయములలోని ఆన్నికళాశాలలోని మొత్తం విద్యార్థులసంఖ్య 75,000మాత్రమే వీనికనుగుణముగా, బ్రిటిషువిశ్వవిద్యాలయాలలో, వారికిగల విద్యావిధానాదిక్య తావకాశములతోను, మనదేశపు జనసంఖ్యలో సుమారు 1/8జనసంఖ్య కలిగియుండియు, ఇంగ్లాండులో 64 000మంది విద్యార్థులున్నారు. వీరిలో 2 366 Full time విద్యార్థులును 1 069 గురు దినములో ఏదోనియమిత కొంభాగము మాత్రము చదువువారు, పరిశోధకులు నున్నారును, ఉన్నత విద్యాభ్యాసమొనర్చువారును అయియున్నారు.

ఫలితములతరతమ్యములు:—1934 సం॥రములో రెండుదేశములలోని విజయుల సంఖ్యలు తారతమ్యదృష్టితో తీసినచో:—

గ్రేటుబ్రిటనులో ప్రతిసం॥రము:

Honours డిగ్రీవారు	5544 గురు
Pass డిగ్రీవారు	4,006 ,,
Higher డిగ్రీవారు	1,363 ..
వృత్తిసంబంధమైన యోగ్యతాపత్రికలవారు	4,818 ,,
మొత్తం.	15741

భారతదేశములో ప్రతిసం॥రము:

ఎం ఏ డిగ్రీవారు	1,656 గురు
ఆనర్సు డిగ్రీవారు	1,372 ,,
ప్యాసు డిగ్రీవారు	8,565 ,,
ఉన్నత పట్టభద్రులు	21 ,,
వృత్తిసంబంధమైన యోగ్యతాపత్రిక గలవారు	1772 ,,
మొత్తం సంఖ్య	13,486

బ్రిటిష్ విశ్వవిద్యాలయపు ఆనర్సు డిగ్రీ సాధారణముగ మనదేశపు ఆనర్సు డిగ్రీకంటెను ఎం.ఏ. డిగ్రీకంటెను హెచ్చువిలువతో చూడబడును, ఇకవారి "ప్యాసు" యన్న పరిక్షకడిగ్రీలమాట చెప్పేదేమిటి! అయినను వారియొద్ద పట్టభద్రులసంఖ్య, మనదేశపు ఆనర్సువారు, ఎం.ఏలు కలిపి సంఖ్యకు ద్విగుణమైయుండును, వారి రెండోసంఖ్య పట్టభద్రులసంఖ్య మనదేశపువారిసంఖ్యను 65 రెట్లుండును, ఇప్పుడు రెండుదేశముల జనసంఖ్య దీసినచో మన దేశములో ప్రతియొకపట్టభద్రునకు ఎనుబదిగా బ్రిటనుదేశములో ఒకరికి పైగా (ప్రతి) గలరు. వారందరు ఎక్కువగా చదువుకొనినవారు, ఎక్కువ తెలివైనవారు, ఎక్కువ ప్రశంసాభివృద్ధి చెందినవారైయున్నారు. ఇంకనువీరితోడు విశేషసంఖ్యాకులైన [illegible]. వారు "ఇమ్పీరియల్ కాలేజి" [illegible] నుండి వెలువడినవారు. మనదేశపు [illegible] 2 638 భారతీయులు [illegible] నిలుపుకొనియున్నారు. [illegible] ఉద్యోగములను [illegible] జనసంఖ్యలో [illegible] బ్రిటను జనసంఖ్య [illegible] సంఖ్యతోను పోల్చియున్న [illegible] నిరుద్యోగ [illegible]!

పెట్టుబడులలో [illegible] విద్యార్థుల [illegible] విశ్వవిద్యాలయములకు [illegible] ఎక్కువగా [illegible] ఎక్కువ [illegible] వారి విశ్వవిద్యాలయముల గురుముల హెచ్చుచేయవలెనని యత్నించుచున్నారు. జీతముల హెచ్చుతగ్గులు మొత్తము ఖర్చుమీద ఆధారపడియున్నవి. క్రింది ఖర్చు పట్టికనుబట్టిచూడగా నీసమస్య స్పష్టపడగలదు.

గ్రేటుబ్రిటను విశ్వవిద్యాలయముల ఖర్చు [illegible]:

13.9% దానములవలనను

2.7% చందాలును

33.9% పార్లమెంటరీ గ్రాంట్లును

9.9% స్థానిక సంస్థలవలనను

7.9% పరీక్షా రుసుములు

3.6% ట్యూషను ఫీజులు

7.1% ఇతర విధములగాను

మొత్తంఖర్చు రూ 6072 65, [illegible] అయియున్నది.

భారతీయ విశ్వవిద్యాలయములలో [ఖర్చు]

16.5% దానములు

40.4% గవర్నమెంటు గ్రాంట్లు,

43.1% ఫీజు.

మొత్తంఖర్చు రు 3,87 20 [illegible] లు, ఇందులో ఈ క్రిందివిధముగా సంఖ్యలు గ్రహించవలెను.

	దానములు	గవర్నమెంటు గ్రాంట్లు	ఫీజు
1. పురుషులకళాశాలలు	13.97%	37 9%	49.9%
2. స్త్రీల కళాశాలలు	18.8	55 2	26.1

ఈపట్టికనుండి గ్రహించవలసిన దేమనగా:—భారతీయవిశ్వవిద్యాలయముల రాబడులు (దానధర్మములు +చందాలు) బ్రిటిషు విశ్వవిద్యాలయముల మొత్తముతో సమానమేమోని.

ఒకవేళ పురుషులకళాశాలలను కొంతమేరకు తక్కువగాబడియున్నను స్త్రీలకళాశాలలకు ఇక్కడ ఎక్కువగానే తీసుకున్నది. మనదేశములో గవర్నమెంటుగ్రాంట్లు ఏవోకొన్ని స్త్రీలకళాశాలలకు తప్పయితక్కినవాటికి గ్రేటుబ్రిటనులోని స్త్రీలకళాశాల గ్రాంట్లకంటెచాలతక్కువ—

౧౧ వ పేజి చూడుడు

ఈశ్వరి పెద్ద జమీందార్లయింట్లో పుట్టాడు. నేనొక సామాన్య క్లార్కు కొడుకుని మాయిద్దరి జీవన, మాయిద్దరి కొద్దిపాటి జీవితంలోనే గడుస్తూవుంది. నాకు చేసే ఆస్తి హాస్తులే ఈశ్వరికి నాకు వాదాలు జరుగుతుండేవి. జమీందార్లంటే నాకదేమో అసహ్యం. జమీందార్లని ప్రజలను పీడించే జంతువులు, "వాళ్ళ రక్తంపీల్చేజలగలు" అని అంటూవుండేవాణ్ణి. అతను జమీందార్ల పక్షంగా వాదించేవాడు కాని అతనివాదం యుక్తిహీనంగావుండేది. ఎల్లకాలం పకేవిన్నమైనవన్నీ వుండవు. పాయింట్లు వుంటూ వుండటం — ఆవిధం యుక్తి ప్రమాణంపోయేది. మానవప్రకృతి విషయం తన వాదాన్ని సమర్థించలేకపోయేవాడు. ఈ వాదవివాదాల్లో మేమున్న నేను కొన్నికఠినోక్తులు కూడా ప్రయోగించేవాణ్ణి. అతను మాత్రం యెప్పుడు పరిహాసభావంతోనే వాదించేవాడు. తనవాదం బలహీనంగావున్నదని గుర్తించేవాడు కాబోలు దోవపోయి — అతడు సంతోషంగానే వుండేవాడు.

నాకర్థంలో ఇంతెప్పుడు తిన్న గామాట్లాడే వాడుకాడు, అతని పక్కవరుసలో అల క్ష్మమైన పెకిలిపోయి తుడవక పోయినా—పాలుకొంచెం లోయేమాత్రం హెచ్చుతగ్గులైనా వాళ్ళకొంతో కళ చాలలేదన్నమాటే. కాని స్నేహంలో, ముఖ్యంగా భాషలో అతనుచాలా మృదువుగా, వ్యవహారంలో సౌహార్ద్రతవ్యక్తమయ్యేది. అతనిస్థానే నేనైనా ఆత్మ స్వభావమేనుండేదికాబోలు—ఎందుకంటే నాలోకప్రేమ సిద్ధాంతాలు ఆమనసులో కూడా వుండేవా—వారిదాన్ని ఆమనసులో కూర్చివున్నారో. కాని అతనుమాత్రం నాదగ్గరవున్నప్పటికీ అట్లాగే వుండేవాడనుకుంటా—ఎందుకంటే సిద్ధాంతంగా అతనూ నాలాగ ప్రేమికుడు.

మాయిద్దరం సంవత్సరాలు గడిపాం. నేను ఇంట్లో మాట్లాడనుకోను. నాకు రోటోకెక్కువ డబ్బేది, చాలాచాలా చదువుతూవున్న డబ్బే వాళ్ళకి జీతమిచ్చి ఇంటికి వాళ్ళని కష్టపెట్టలేము లేదు—అదిగాక పరీక్షలు సమీపించాయి. యింటికెవరిటే చదువుసాగుతుంది—కానిజోర్ది కుదేవంటి గాపుండదానికవ్వా మనస్కరించడంలేదు—అటువంటి సందర్భంలో ఈశ్వరి వాళ్ళయింటికి వెళ్ళి ఆహ్వానించాడు. నేను వెంటనేవప్పుకున్నాను—అతడు స్వభావసిద్ధంగా మంచితెలివిగలవాడు—పైగా కష్టపడి చదివేవాడు కూడా జమీందారుడైనాడంతుకని అతనితోడికెవచ్చి చదువుకూడా సాగుతుంది.

"అక్కడికేవస్తే మాత్రం జమీందారల్లపటికారంగా వాదం ప్రారంభం చేయబోకు, మావాళ్ళకోపం వస్తుంటారు—అసలువాళ్ళు ఇలాంటి జ్ఞానాన్ని చెప్పడం పెట్టారుకాదు స్పష్టింపబడ్డానితులసాలు—మాఠేతులున్న అలాగే అనుకుంటారు—వాళ్ళకిక్కేది భేదమేమిటేదని బోధించావా యిప్పట్టినుగిదేటి"అన్నాడు ఈశ్వరి.

"నీవేమేక్కడికి వెళ్ళిక మారిపోతానను కున్నా"

"అవును."

"నీది కేవలంపొరపాటు"

అతనేమిబదులు చెప్పలే—అతనలాగ వాదిస్తే నేను కుండికేసేవాణ్ణి—అవిషయం నామీద వదిలి పెట్టడం చాలామంచిదైనది.

౨

సెకండుక్లాసోసం హోగాని, నేనెప్పుడు యింటిలాగుల ప్రయాణం చేసినియెరుగను— యిప్పుడు సెకండుక్లాసులో ప్రయాణం చేసే సౌభాగ్యం కలిగింది—బాడీ రాత్రి [౯] ఘంటలకవచ్చుండిగాని మేముమాత్రం ప్రయాణ సంతోషంలో సాయంత్రం [౬] ఘంటలకే స్టేషనుచేరుకొన్నాము—అక్కడకొంచెం సేపు వచార్లు చేసి రిఫ్రెషుమెంటురూములో భోజనం చేశాం—అక్కడి నౌకర్లు మమ్మల్నిఅదిహమానిస్తే మాలోవుండేకైతం గ్రహించారు—వాళ్ళుప్రవర్తనచూస్తే నాకు అరికాలి మంటనెత్తికెక్కుతుంది—ఈశ్వరికి పోట్లాటమాట

చిన్న కథ

ముత్తు

వుండగానే వాళ్ళు సరసగాకరుకు కావలసిన పదార్థాలంతా చేసారు—కాని నేను చెబితే అంతవున్న గా పున్నట్లుకనిపించేదికాదు. ఈశ్వరి పెట్టిందల్లా బిల్లు అది కూడా యిచ్చాడు వాళ్ళకేయినాము లే సెలవిచ్చిదాంకేయిచ్చాడు వీళ్ళకేయినాములే సెలకి నాన్న గారిచ్చినంకంటె యెక్కువ దొరుకుతాయనుకున్నారో—నాకక్కడి భోజనమేమి రుచించిందికాదు—వాళ్ళు వడ్డించిన లేక వున్న నా మనస్సులో వెంటమేదులాడుతూవుంది.

బండివచ్చింది. మేమువుద్యయులనువెళ్ళి దానోముజ్జున్నాము నౌకర్లంతా అతనికివందనం చేసినిలవడితున్నారు. నా వైపు చూడనన్నా లేదు.

"ఎంతవినయవిధేయతలతో పనిచేస్తారు చూసుకున్నవూ నాకర్తకపలు పనిజేసినట్టను గూడా తెలీదు."అన్నాడు ఈశ్వరి.

"మీనౌకర్లకూడా యిలాగే రోజూయిపాట్లు తెల్సిపోతే యెవ్వ—వినయమవుగా పనిచేస్తారు"

"అవుతే యిదంతా యినాం కొరకనా నీ అభిప్రాయం"

"కాదు, కాదు, వినయవిధేయతలు వీళ్ళరక్తంలో లీనమైపోయినవి!"

రైలుకదిలింది బయలుబండికి బుట్టి పదిహేనుమైళ్లు యింకోస్టేషనువచ్చింది. నేను

లన్ని కొల్చిపారేశారు. వీరికి రెండు మూడు లక్షలయెస్టేటుంది—గాని వీరిముఖంచూస్తే ఆమాటంచుకుంటె యిప్పుడే వచ్చినట్టు గోచరించిట్టా కు"అంటో ఈశ్వరీరంకో నివారించ చేశాడు

"యిలాంటి స్వభావంగలవారు జమీందారల్లో చాలాతక్కువ వుండి. వీరు సర్వీసులేమిడావున్నారు"అన్నాడు రామయ్య.

నీవు రాంగ్రరాజాగారిని చూడలేదనుకుంటాను—చూస్తేవాళ్లకొడుక్కు నేనాడివి—ముతక చాక్కా ముతకభోవతి, కాళ్ళకి చెప్పులుకే సికొని పలాలంట్ల తిరిగేవారు, వాళ్ని వకసారి పెట్టివానికింద పట్టుకువెళ్ళారనుకూడాఅంటారు—అలాంటివారు రెండులక్షలపెట్టి కాలేజీ కట్టించాడు,, అంటూ రియాసతలి పప్పుద్రి చాడు.

ఇదంతాతుద అబద్ధమైనప్పటికి నాకు స్వాప్నపదంగా పోంచేది—అకల్పితవైభవానికి దగ్గరగానున్నట్లుగా తోచిందినాకు— స్టేషను వెలుపలికి నడిచాం—అక్కడ మాకొరకు రెండుపెద్దగుఱ్ఱాలు సిద్ధంగావున్నాయి. నాకు గుర్రపుసవారీ భాగారేదు—చిన్నతనంలో మా తండ్రి గ్రామంలో గుర్రాలెక్కి నెక్కినాణ్ణి— అగుర్రాన్ని చూడగానే నాకు కంపం బూమ్మకుంది— ఎట్లాగైతేనేం మేమిద్దరము చేరుకొని అన్ని ఆరోహించాం— నాశరీరంకం

శ్రీ ప్రేమచందు కృత

చూస్తున్న గదితలుపు తెరుచుకొని యెవరో మనిషి లోపలప్రవేశించాడు.

"యిదిరిజర్వుచేసినగది—సెకండుక్లాసు"అని బిగ్గరగా అరిచాను.

అతడు నావైపు చిత్రంగాచూస్తూ"అవును నాకుమాత్రం తెలుసు"అంటు మధ్యనున్న బల్లమీదకూర్చున్నాడు—నాకుచెప్ప నలవిగాని అజ్జ వేసింది.

తెల్లవారేసరికి ఈశ్వరీగ్రామం చేరుకున్నాము, స్టేషనుదగ్గరబండినిలిచింది. మాకోరకుయిదుగురుమోస్తాలు, అయిదుగురువెట్టివాళ్లు అదిక్కడెవచ్చియున్నారు. వెట్టివాళ్లు మాసామానుమోసుకునినడవసాగారు. సమాస్తాలిద్దరు వెనకాలనుమున్నువస్తున్నారు—ఒకడు ముఁదు అతనిపేరు రియాసతలి, రెండవఅతనిపేరు రామయ్య, వాళ్ళిద్దరు నావైపు అపరిచితదృష్టులతో "యాసతోక్లాసువెలానచ్చావు"అన్నట్లుగా చూడసాగారు.

"వీరు తమతోపాటు చదువుకుంటారా?" అని అడిగారు రియాసతలి ఈశ్వరీని.

"అవును! నాతోపాటు చదువుకుంటారు. నాతోపాటే వుంటారుకూడా. వీరిమూలాన్నే నేనసలు అలహాబాదులో వుంటువున్నాను.చేకపోతేయీపాటికి లక్నో వెళ్ళిపుండేవాణ్ణి, నాతోపాటు ఓరం కాలవుల్లో అక్కడనివచ్చాను, వీళ్ళయింటిదనుంచి రమ్మని కబుర్లు యెన్నోవచ్చాయి కాని రావడానికిలీలలేదన్నివాయించాను. చివరకి వకఅర్జంటుపోకూడా వచ్చిందికాని దానికిపుడాఅల్లాగే జవాబు యిప్పించి వీళనిసుకవచ్చాను అన్నాడు ఈశ్వరి. వాళ్ళిద్దరుచకితులై నావేపుచూడసాగారు.

"వీరు చాలా సాధారణంగా వుంటారే;" అన్నాడురియాసతలి అర్థంకొ స్వరంతో.

వీరు గాంధీమహాత్ముని భక్తులండి—ఖద్దరుకుప్ప వేరేచట్టుకట్టుకోరు. యిదివరకున్నడ్రెస్సు

ఓంచుతూవున్నప్పటికి ముఖంమీదమాత్రం భయమేమికనిపించనివ్వలే— ఈశ్వరి నాశక్తనిపెట్టి గుఱ్ఱాన్ని వెమ్మదిగానే నడిపించాడు—అతనివెనకాలే నేను నెమ్మదిగానడిపిస్తూ యిల్లుచేరుకున్నాం పరిగెత్తిస్తే కాళ్లుచేతులు విరిగిఉండేవన్నవాళ్ణి—

౩

ఈశ్వరీయిల్లు ఒక పెద్దకోటలాగుంది— పెద్దగేటుముందు సిపాయిలుపహరా యిస్తువున్నారు— నౌకర్లకులెక్కలేదు— వాళ్లయింటిముందోక యేనుగుకూడాకట్టివేసియుండి— ఈశ్వరీతన తండ్రి, పినతండ్రికి పెత్తండ్రి మొదలగువాళ్లదరికి అతిశయోక్తిగానే నాపరిచయం చేయించాడు— వాళ్లంతానన్ను చాలా సమ్మానం చేయసాగారు— నౌకర్లంతనన్నుకూడా అతనితోపాటు ప్రభూ.దేవరా, స్వామిఅని సంబోధించడం ప్రారంభించారు— పరిస్థితిజమీందార్లలతంలాపతిచివుంది.కాని స్పెషలిబిలిను చూచి "వద్దకుపోవ్వోగజుడిగా భావిస్తారు—

ఏకాంతంగా వున్నప్పుడు నేను ఈశ్వరీతో "వన్నిలా దయ్యంలాఅవస్థపెట్టావెందుకు?" అన్నాను—

"నీకు తెలీదు— వీళ్లతోనీలాగే చెప్పాలి—లేకపోతేనీముఖంకూడా యెవరు చూడరిక్కడ"అన్నాడతను—

యింతలోవకమంగలాడు మేముచాలా అలసివచ్చామని మాపాదలొత్తడానికి వచ్చాడు— ఈశ్వరీనావైపుచూపుతూ "ముందువారిపాదాలొత్తు"అని సంజ్ఞచేశాడు—వాజన్మ లో నాచాలాత్తించుకోవడం యిదేతొలిసారి— నేను చంపైనపడుకొనివున్నాను— స్వర్గసౌఖ్యం అనుభవించుకు ఉన్నట్టుగాతోచిందినాకు నేనిటుచాన్ని త్రీవంగా ప్రతిఘటించే వాళ్ణి—

పదిగంటలుకొట్టారు లోపలినుండి భోజనం ఆకిలిబువచ్చింది— మేమునా వాలకి వెళ్ళాం—

నేనెప్పుడు నాజోతిపేపే పుకుక్కు—నేనా ట్లోయిప్పుడుభోక్తనివుకుక్కో—వడం లజ్జాకరంగా తోచింది— ఈశ్వరీతోపాటు నేనూభోజనశాలక్కి—దేశజువనివెళ్లాను—బోర్డింగుహులో చాక్కాబూట్లుతోనే భల్లమీద భోజనం చేశేవాళ్లం—యిక్కడ కాళ్లుకడుక్కోని మరిభోజనం చేయాలి నేవకుడు నీళ్లుతీసుకుని సిద్ధంగా వున్నాడు—ఈశ్వరీకాళ్లందిచ్చాడు— అతనుకాళ్లూడిగాడు నేను కాళ్లందిచ్చాను— నాకాళ్లకూడా కడిగాడతను—

౪

ప్రక్కనేవున్నగదిలోనే చదువుకు పూర్తిగా సాగుతుందనుకున్నాంకొని పదార్ల షికార్లలోనే గడుస్తూంది కొలంఅటలు,పాటలు, మల్లయుద్ధాలు, పందేలుచూడడం, పడవమీద షికారు, చెరువుల్లోపిరకాశించేపక్షాలు, వనవిహారం, సౌ...అహ్లాదం, యింకాగడుస్తుంది— ఎల్లప్పుడు నౌకర్లగుంపొకటి మాచుట్టువుండేది— నోట్లోమాటలుండగానే పనులన్నిజరుగుతున్నాయ్— స్నానానికిపెడితే యిద్దరుస్నానం చేయించేవాళ్లు— పడుకుంటే విసిరేదానికి యిద్దరుసిద్ధం— నేనుమహాత్ముడికిష్యుడిగా ప్రఖ్యాతిఅయింది గ్రామంలో ఆదర జోరుగా సాగుతుంది— ఈశ్వరీకంటెకూడా నేనెక్కువగా మర్యాదయాను— అతనైనా సమయానుకూలంగా తనపక్క— తానపనులు చేసేవాడు కాని నేను యీమకుంటాను? నామునకులన్నీతపడానికి ధంగం కాదూ! యింటిలోనే ఐలాగూడా వాళ్లప్రతాపం చెలిగిపోతోంది— ఒకరోజు ఈశ్వరీ తల్లితోమాట్లాడుతున్నాడు గాబోలు సేవకుడు తోయాడు— రాత్రిపదిగంటలైంది— నాకుఅపరిమితంగా నిద్రవస్తుంది— పక్క వేసేవాళ్లెవరూలేరు— యింట్లోవాళ్ళకు పనులు చేసుకున్నారేమో పాపం ఆలస్యమైంది— పదకొండున్నరైనట్టున్నా, కనుక పక్కవరచడానికి— నాదిజన్మాంతం మారవటం ఏముండేట్టు తేశలేకపోయాణ్ణి— నాకాటికి ఉక్కిరిబిక్కిరి వచ్చి,

"వాళ్లకి జీకొవాల్సింది. బౌగాచేశావు" అన్నాడు, వదరోకా వాడిట్లానే ఈశ్వరీయింట్లోవుంటికి భోజనానికొద్దాడు అల్లమైంది, కేవలం బరిగావున్నారు నౌకరు. ఫలహారమైతే గ్లాసుమీద నేవస్సై. అక్కడే నేపరోకటుంది. నేను మాడాలని అభిలాష కలిగింది, కానినామైనుటించేవాళ్లెవరూ నాకు పుట్టినప్పటికి పంపిస్తారేది. ఇంతలో రియాసతలి అటువచ్చాడు. కళ్లెగరేసి "ఏమోయ్! యిలాగ వెళ్ళి దానిని కిందబోసివదిలేశావేం? యిలాంటిపని దొంగలో కీలా నిర్వహిస్తున్నారో చాలు! నాదగ్గరైతే యిలాంటిలాట్లల్కో తక్షణంవకలేయ"అని గద్దించా— గెడిగెలాడిన రమదుతూ లైటు వెలిగించి చక్కా వెళ్లాడు.

ఆగ్రామంలో పెద్దరైతొకడు మహాత్ముడి భక్తుడున్నాడు. నేనుమహాత్ముని శిష్యుడిగా తెలిసికొందోలు నాదర్శనార్థంవచ్చేవాడు. నేనంటే అతడికిచాలా గౌరవంకలిగింది, కానినన్నే దేవుడా అనడానికి సంకోచించేవాడు. వకనాడు నాదగ్గరకొచ్చి చేతులుకట్టుకొని "స్వామి! మీరు మహాత్ముని శిష్యులు,గాబోలు: స్వరాజ్యంవస్తే యిక జమీందార్లుండబోరంటారు. నిజమేనా బాబు!"అని ప్రశ్నించాడు—

౧౦ వ పేజి చూడుడు

[illegible]

శ్రీమతి ముక్తాబాయి,

బి.ఏ. (ఆనర్సు)

ఇటీవల మదరాసు విశ్వవిద్యాలయమువారి బి.ఏ. (ఆనర్సు) పరీక్షలో సగౌరవముగా ఉత్తీర్ణురాలైన యువతి శ్రీమతి ముక్తాబాయిగారు మన నిజాము కాలేజి విద్యార్థిని. ఈమెవయస్సు సుమారు ౨౧ సంవత్సరములు. ఈమె శ్రీయుత యం.బి. సుబ్బారావు బి.ఏ. గారి కడసారి కుమార్తెను. ఈసుబ్బారావుగారు హైదరాబాదు నగరమున ఉపాధ్యాయులుగను, తరువాత మన రాజధానిలోని బాలికాపాఠశాలల ఇన్స్పెక్టరుగను పనిచేసి కొన్నివత్సరముల క్రింద ఉద్యోగమును వదలుకొనిరి. వీరికి పలువురు కూతుండ్రు. వారిలో అందరికంటె చిన్నదగు ముక్తాబాయి ఇదివరకు మహారాష్ట్రములోని ఏబాలికయు ఉత్తీర్ణ అయియుండని ఈ బి.ఏ. (ఆనర్సు) పరీక్షలో. మననిజాముకాలేజినుండి నెగ్గగలుగుటమన రాష్ట్రమున వృద్ధియగుచున్న స్త్రీవిద్యాప్రబోధమునకు ప్రబలనిదర్శనము. ఈమెకు ఉపాధ్యాయినివృత్తి సంబంధమగుపరీక్ష నింగ్లాండులో ఇయ్యవలయునని ఆసక్తి కలదు. అంతటివ్యయమునకు వీరికుటుంబము భారమువహించు స్థితిలో లేదు కనుక ప్రభుత్వమువారీమెకు ఇంగ్లాండులోని విద్యార్థివేతనమొకటి ఇచ్చినచో విద్యాశాఖలో పనిచేసినయొక ఉద్యోగిని, ఉన్నతవిద్యావిభూషితయగునొక యువతిని ప్రోత్సహించుటయేకాక, విద్యాశాఖకొకయోగ్యురాలగు సేవాపరాయణను సంపాదించినవారుకాగలరు. ఈవిషయము ప్రభుత్వమువారి దృష్టిని,-ముఖ్యముగా, విద్యాశాఖయొక్క మంత్రిసాహెబుగారిదృష్టిని — ఆకర్షించుగాకయని నమ్ముచున్నాము.

ఈసందర్భమున నొకసంగతి సూచించవలసియున్నది. ఆంధ్రమహారాష్ట్ర కర్ణాటకయువతులు నగరమునందలి ఎలిజబెతుస్టానీ హైస్కూలులోను, సికింద్రాబాదులోని కీస్ హైస్కూలునందును, నిజాముకాలేజియందును బాలికల ఉన్నతపాఠశాలలోను సగౌరవముగ గొప్పపరీక్షలందు పోటీచేసి ఉత్తీర్ణతకీర్తిపొందుచు, తమరాష్ట్రమునకు పేరుతెచ్చుచున్నారు కాని ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు సంబంధించిన స్త్రీల హైస్కూళ్లలోను, స్త్రీలకాలేజీలోను హిందూవనితల అభ్యుదయము అంతగానవచ్చుటలేదు. నిజాముకాలేజి పురుషుల కొరకుద్దేశింపబడినదే యైనను, మదరాసువిశ్వవిద్యాలయమునకు సంబంధించిన స్త్రీలకాలేజి మననగరమున లేకపోవుటచే. సుమారు ౨౦ మందియువతులు ఈకాలేజిలో పదవిజయము గాంచుచున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయమువారి ఉన్నతవిద్యాసంస్థలు ముఖ్యముగా నిజాంరాష్ట్రములోని ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటక బాలికలను ఏల ఆకర్షించుటలేదో విచారణీయాంశము!

- ఒకరు

రజస్వలావివాహముకాదు —బాల్యవివాహములే

మ.రా.శ్రీ. గోలకొండ పత్రికాధిపతిగారికి: ఆర్యవర్యా!

మీపత్రిక ౧౧వ సంపుటము ౫౭ సంచిక అగాను ఖుర్దాదు పాటి చివరిపేజీలో ఆంధ్రోద్యమ ప్రచారము శీర్షికక్రింద జిల్లాప్రచారకులు [నల్లగొండ] తమనివేదికగా కంటిబండ్ల గ్రామము. మ.రా.రా.శ్రీ వార్పురాజు వెంకటరాఘవరావుగారి సోదరులపుత్రికల (రజస్వలా) వివా

హరిజనసేవకసంఘము స్థలముమార్పు

హరిజనసేవకసంఘము యింతవరకు కాచిగూడాలో మొతీమహలురోడ్డు సమీపమున వుండుచున్నసంగతి [illegible] యిప్పుడు అనగా ౧౬—౬—౧౯౩౭ తేదీనుండి హరిజన సేవకసంఘము బాకారముపోవు మార్గములో "ఇక్బాల్ మిర్జాబాగు" లోనికి మార్చినాము. గాన హరిజనులు........జరిగినట్లుల ప్రకటించబడినది. హైదరాబాదు వివాహములను సనాతనవైదిక సాంప్రదాయానుసారము. రజస్వలావివాహములుగాక రజస్వలా పూర్వబాలికావివాహములే. ఇట్టివివాహములలో నేను స్వయముగా పాల్గొనినాడనుగాన వైవిధ్యము తామ్రశాస్త్రిగారాచోవుపత్రికలో సవరణగా వ్రాసి సనాతనసంప్రదాయానుసారము అల్పకట్టలోనుబాలు ప్రార్థించుచున్నాను.

ఇట్లు

బోయినపల్లి వెంకటరామారావు

హరిజనసేవక సంఘమునకు తిరిగిన సలహాదారులలో చిన్నవారుగాని పనిగలిగినవారుగాని ఉంటే మీది దిగువక్రింద వ్రాయుచున్నామాను ౦౧౦ సంఘ. ఉత్తర ప్రత్యుత్తరములు జరుపువారు ఈక్రింది చిరునామాకు వ్రాయగలరని కోరుచూ ఈపత్రికాముఖమున తెలియజేయుచున్నాము.

అడ్రెస్:- హరిజనసేవకసంఘం — ఇక్బాల్ మిర్జాబాగు, బాకారంరోడ్డు, హైదరాబాదు-దక్కన్.

ఇట్లు

రావి: నారాయణరెడ్డి,

అధ్యక్షులు.

హరిజనసేవకసంఘము.

తెలంగాణా వార్తలు

అరూరు (జాగీరు)

౨౬ తేదీ ౧౩౪౬ ఫ.

ఈ గ్రామము భువనగిరి తాలూకాలో చేరియున్నది. ఇక్కడి గృహసంఖ్య సుమారు (౫౦౦) జనసంఖ్య సుమారు (౨౫౦౦) చాలా మంది సాలెవారు గలరు. కొనివిద్యాభివృద్ధి లేదు. కొన్ని పల్లెలకు జనగామనుండి మొంతడబ్బె నెను ఏర్పాటు చేయగలరు.

అధికారుల రాకలు

ఇప్పుడు యిక్కడికి తహశీలుదారు గారు (కొత్తగా వచ్చినవారు) కంచి వచ్చి మొకాం చేసియున్నారు. వీరు యిక్కడ జమాబంది చేయుచున్నారు.

పాఠశాల

ఇక్కడ ఒక ఉర్దు పాఠశాలగలదు. అందులో సుమారు ౫౦-౬౦ బాలురుకలరు. యిందులో పూర్తిగా ఉర్దు చెప్పుచున్నారు. ఈపాఠశాల ప్రత్యేకముగా యిసులామియా అంజుమన్ యనువారినుంచి యేర్పడినది. ఇదిగాక రెండవ తెలుగు పాఠశాలగలదు. ఇందులో సుమారు ౨౦ బాలురుకలరు. యింకులో తెలుగు చెప్పు పాఠశాలయిూ రెండు పాఠశాలలు వృద్ధిఅగుట కానరాకుంటలేదు.

శ్రీ చెన్నకేశ్వర స్వామి గట్టు

ఈ గ్రామమునకు సుమారు ౪ ఫర్లాంగులదూరమున స్వామివారిగట్టుగలదు. ఆగట్టుపైన నొక ఆలయముగలదు. గట్టుచాలా చిన్నది ఇక్కడ ప్రతిసంవత్సరము వైశాఖశుద్ధ౧౦ మొదలుకొని వైశాఖబహుళ౫ వరకు ఉత్సవము జరుగబోవును. ఈ గుట్టమీద ఆ సేవ పైనుండు ప్రదక్షిణముచేసి మరలిపోగలరు.

రాకపోకలు వీలుగా భువనగిరి స్టేషను దిగి బస్సుపైన వలిగొండ వరకు వచ్చి అక్కడినుండి యీ గ్రామమునకు రావలసినది.

బావిలోపడి బ్రతికినది

యీ గ్రామమున నొక యువతి పద్మశాలి స్త్రీ యొక బావిలోనుంచి నీళ్లు చేదుచుండగా త్రాడు తెగి అందులో పడినది. కొంత సమయమునకు యిరుగుపొరుగువారలు వచ్చి బావిలోనుంచి యీవలికితీసినారు. ప్రాణభయము లేదు, కొద్దిగా దెబ్బతగిలినది. ఇక్కడ మొలకలు మిక్కుటముగా నున్నవి. పశువులకు నీరు మేతయు సమృద్ధిగా దొరకుచున్నది.

హరిజనులలో మతపరివర్తన ప్రచారము

(విలేఖరి)

పల్లగుట్ట (వరంగల్లు జిల్లా)

౧౦-౭-౪౬ ఫ.

సుమారు ౫-౬ దినముల క్రిందట యిస్లాం గహాకొరసంఘమువారు మరియు హైదరాబాదు మహాశాలల అధికారులు గారు, ఫజలుమహమ్మదు ఖాన్ బ్యారిష్టరు తదితర ప్రముఖులు మోటారులపైన వచ్చి ప్రచారము చేయుచున్నారు. ఆ ప్రముఖుల వెంబడి యెవరో నవాబు గారు కలరని వదంతి, యెవరైననేమి కొని పల్లగుట్టకు పూర్వస్థితియే సంభవించినది. గాలీబువాడు అంజుమన్ నాజిమ్ గారు మరియు ౭-౮ మౌల్వీలు పల్లగుట్టయందు యిదివరకు హిందువులలో చేరిన ఒక హరిజనుని గృహమందు నివాసమేర్పరచుకొని కొలువు వుచ్చుచున్నారు. ప్రశాంతముగానున్న హరిజనులయందు తమతమ మతప్రచారమును డబ్బుపైనుండి చేయుచున్నారు. ఇప్పటి క్రొత్తయెత్తు తేమన ఊరువెలలవారికి మేము పోషించగలమని లేక పోయినచో ౫-౬ పుట్లతొన్నలు యివ్వగలమని మీరుమరలయివ్వనక్కరలేదని అందులో కొందరు డబ్బుహాష తెచ్చినామని మాటలుమాపుచు మురిపించుచున్నారు. అంజుమన్ ఇస్లాం అధ్యక్షుడైన పీరిపీర సర్దారు అలీ ప్రక్కనేయున్న క్రొత్తపల్లియందు చేరి అక్కడి తురుష్క ప్రముఖులతో నూతనసలహాలొనర్చుచున్నాడు. అంజుమన్ ఇసాం వారలకు కట్టుదిట్టములై పోలీసువారలు చేయూతనొసంగుచున్నారు. వరంగలు తాలూకాకు రాకూడదని సర్కారువారు నిషేధించినను సర్దారు అలీగారు ప్రచారమొనర్చుచున్నారు. హరిజనుల కొక తెమగు బోధించుపండితులనియమించి పిల్లలకు చదువు చెప్పించుచున్నారు. యింతవరకు సుమారు ౧౦-౧౫ మంది బాలురువచ్చుచున్నారు. ఈరెండు మూడు రోజుల మహమ్మదీయ ప్రచారమువలన కొందరు హరిజనులు నౌకరిపడి యిండ్లలో నేయుచున్నారు. అందరికిని రైతులవిధ్వంసము వచ్చినది. ముందేమి జరుగునో తెలియదు.

మత పరివర్తన

మతపరివర్తన ప్రచారము దినదినము తీవ్రరూపము దాల్చుచున్నది. దీనిశాఖల ప్రతితాలూకాయందు నేర్పాటై లక్షలకొలది మూలధనముచే సాగింపబడుచున్నట్లు తెలియుచున్నది. ఈ మధ్యన మౌలానగారికృషివలన జనగామ తాలూకాలోని యస్పృశ్యులీవిధముగా మహమ్మదీయమతము నవలంబించినట్లు తెలిసెను.

గ్రామముపేరు	పరివర్తనబొందిన యస్పృశ్యుల సంఖ్య
కొడకండ్ల	౧౦౦
ఎన్నూతుల	౨౦౦
కదార్ రామారం	౨౩౫
కకెంది	౩౦౦

మొలుగులోని యస్పృశ్యులు మొత్తము మహమ్మదీయమతము నవలంబి వినట్లును విస్నూరు ప్రాంత లంబాడీతండలనుగూడ మహమ్మదీయులుగా మార్చుటకై తీవ్రప్రయత్నములు జరుగుచున్నట్లును తెలియుచున్నది. పోరంబోకు మొదలగు జమీనులు పట్టా చేయింతుమనియు, వెట్టిచాకిరిబాధ తొలగిపోవుననియు, నెలకిరు ఆ జీతము లిప్పింతుమనియు, పోలీసు మొదలగుశాఖలలో నౌకరీలు చేయింతుమనియు ఆశలుచూపుచు ఇది ప్రభువుగారి ఫర్మానుకావున దీనిని మీరు ఒప్పుకొనకుండిన చాలకష్టములపాలగుదురని బెదరించుచు నానావిధముల లొంగదీయుచున్నట్లు తెలియుచున్నది. నోరులేని ప్రజలు వందలకొలదిగ మహమ్మదీయమతమునకు మార్చబడుచున్నారు. చుట్టుముట్టునుండి ఈరీతి గాముంచుకొనివచ్చుచున్న సనాతనధర్మ సమాజీయులేమాత్రము గమనించుటలేదు. ఇంకను శౌతలవాటియాచారము లనేకములవలంబించుచున్నారు తొందరగా మేలుకొని అస్పృశ్యతను తొలగించి, హరిజనులకు సాంఘికహక్కులనివ్వకున్న ముందుముందు చాల పశ్చాత్తాపపడవలసియుండును.

గౌండ్ల బ్రాహ్మణ పౌరోహిత్యము

యాదగిరిపల్లె గౌండ్లజాతీయుడగు మిట్టలింగయ్యగారి కుమారుని వివాహమునకు రాగిరుబాపనయ్యను పౌరోహిత్యమునకు పిలచిన ఇంతకు ముందు చేసిన, ౨ పెండ్లిండ్లలో కట్నము సరిగా రాలేదనియు. నిప్పుడు రు.౪౦ ఇచ్చిన వచ్చెదననియు లేకుంటే రాననియు భీష్మించెనట. వేరెవ్వరినిగూడ రాకుండచేసెనట. లింగయ్యగారి బ్రాహ్మణదోషిచి గాంధ్రదను పిలచిన లాభములేదనిచెప్పి, తను గౌండ్లజాతీయుడగు బొప్పెల్లి గొదసత్తయ్యగారిని (వీరక్కడ సత్యనారాయణవ్రతములు మొదలగునవి చేయించుచుందురు) పౌరోహిత్యమునకు ప్రోత్సహించిరి. ఇది తెలిసి లచ్చిటపటలుగారు తమ యధికారబలముచే నాటంకపెట్టజూచిరిగాని తమయాటలు సాగిరాకమానుకొనిరి. వివాహకార్యము సత్తయ్యగారి పౌరోహిత్యమున సక్రమముగా నెరవేరెను. ఇదేలింగయ్యగారి కొమార్తెను భువనగిరి రాజయ్యగారికొమారునికిచ్చి ఇదే సత్తయ్యగారి పౌరోహిత్యమున వివాహము చేయదలంచిరి. "జాతికొజాతీ గురుకంజాతీకా బ్రాహ్మణగురు" యని వైశ్యకులగురువగు ఏకాంబర స్వాములవారనినట్లు ప్రస్తుత దేశకాలపరిస్థితు లననుసరించి స్వజాతీయ పురోహితులతో వైవాహకార్యము లాచరింపుచుకొనుట మిక్కిలి ప్రశంసనీయము, ఇట్టి పౌరోహిత్యమునకు ముందడుగువేసిన సత్తయ్యగారు గౌడశెట్టివలమునకు మంచికీర్తియు గౌరవమును కలిగించినవారైరి. భువనగిరియందుగూడ నిట్టిపౌరోహిత్యమునకు కొందరు గౌడశెట్టియువకులు సిద్ధమగుచున్నారు.

ఇట్లు

ఒక గౌడ సట్టి జాతీయాభిమాని

[భువనగిరి]

క్రైస్తవ మతప్రచారము

ఈ భువనగిరిలో కొంతకాలముక్రింద క్రైస్తవమిషన్ ఏర్పాటైయుండెను. ఇప్పుడు వారు చుట్టుపట్లపల్లెలగు గుండ్లపల్లె సింగిసాయపల్లె యాదగిరిపల్లె మొదలగు పల్లెలందెట ధారాళముగా క్రైస్తవమతప్రచారము సాగించుచున్నారు. కొందరుహరిజనలు వీరిమత మంగీకరించుట కుద్యుక్తులైయున్నట్లు తెలియుచున్నది. ఒకవైపునుండి మహమ్మదీయులు, వేరొకవైపునుండి క్రైస్తవులు ఈ యస్పృశ్యులను తమలోకలుపుకొనుచుండ మనలేనిసనాతనులికను వీరిని దూరముగానెట్టుచున్నారు. నిండముంచుకొనివచ్చుచున్న యీ విపత్తునుండి వీరిని తప్పించుటకు హిందూసంఘమునకు విచారముకలిగించుచున్నది.

ఇట్లు

ఒక హిందూ సంఘాభిమాని.

సిరిసిల్ల తాలూకాలో రైతుల కష్టములు

[illegible]

రైతుల కోరిక

[illegible]

ధ్వ్రతులు

[illegible]

[illegible]

మహిళీయాభ్యంగ గాథ

[illegible]

[illegible]

వార్షికోత్సవము

[illegible]

హరిజన విద్యార్థివసతి గృహమునకు విరాళములు

[illegible]

బర్మాలో నెహ్రూ పండితునకు బ్రహ్మాండమగు సన్మానములు



పండిత జవహర్లాలు నెహ్రూ గారు

రంగూన్, మే ౧౨

జూబిలీహాలులో బర్మా-ఇండియా వ్యాపారసంఘమువారు పండిత నెహ్రూకు పెద్ద విందు చేసిరి. ఈ మండలివారు పండితునకు వెండి పెట్టెలో స్వాగత పత్రము సమర్పించుచు, భారతీయులు, బర్మీయులును వ్యాపార పారిశ్రామిక విషయములలో కలిసి కట్టుగా పనిచేసెదమని వాగ్దానము చేసిరి.

పండితుడు మాండలేనుండి మేమియోవచ్చి పెట్రోలు స్టేషనువద్ద ఆగిరి. ఆహ్వాన సంఘాధ్యక్షులు ఓబియాజో గారు నెహ్రూకు పూలమాలలవేసిరి. వాలంటీర్లు వెంటరా నెహ్రూ పండితుడు అంగీకరింపబడిన హాలులోనికి వెళ్లిరి. రెండువందల రోడ్డుపక్కల నిలువబడిరి. అన్ని మూలలు అలంకరించిరి.

ఆహ్వాన సంఘాధ్యక్షులు ఒటీమ్ గారు స్వాగతపత్రమును చదివిరి. ఓబియాజో గారు కూడ స్వాగతపత్రము చదివిరి.

పండితు ఇంగ్లీషులోను హిందీలోను కూడ మాటలాడుచు బర్మా విభజింప బడినను బర్మాకు ఇండియాకుగల బాంధవ్యముపోదని తెలిపిరి.

అచ్చటినుండి పండితుడు మాండలే వెళ్లి తిరిగి మంగళవారమునకు రంగూన్ వచ్చిరి

బర్మాను ఇండియానుండి విడదీయుటలో రహస్యం

రంగూన్‌లో నెహ్రూ గారి ఉపన్యాసం

పండిత జవహర్లాలు నెహ్రూ గారు, నిన్న రాత్రి పెద్దహోరుగాలి వీచుచుండగా ఒక బహిరంగసభలో ఉపన్యసించుచు బర్మాలో నూనె, పెట్రోలు కలప మొదలగు వాటిపైన వచ్చెడిలాభమునంతటిని విదేశీయులే అనుభవించుచున్నారు. ఈకారణము చేతనే బర్మాను ఇండియానుండి విడదీసిరనిరి.

తరువాత జవహర్‌లాల్ గారు బర్మావారితో కలిసి తమ స్వాతంత్ర్యమునకును హిందూదేశములోని కాంగ్రెసుతో అనును పోరాడవలెనని చెప్పిరి.

సభ ముగియునపుడు నెహ్రూగారికి రంగూనులోని దక్షిణభారతీయులు, బొంబాయిక్లబ్బు, రంగూనులోని యువకులు, మున్నగు వారు సన్మానపత్రములు సమర్పించుకొనిరి. వర్షము కురియుచున్నను లక్ష్యపెట్టక ప్రజలు గుంపులు గుంపులుగా వచ్చియుండిరి

ఇతర స్థలాలలో నెహ్రూ పండితునకు స్వాగతముల

పండితుడు పెగు, హాంతావాలలో సంచారము చేసెను. అచ్చట పౌరులందరును ఉత్సాహపూరితముగా స్వాగత మొసంగిరి.

ఈ బొయాంగగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది. పలువురు తా[illegible] దీనికి హాజరైరి.

పండితుడు [illegible] ఇంగ్లీషులో ఉపన్యసించిరి. భారతీయులు బర్మీయులును సఖ్యముగానుండవలెనని అచ్చటినుండి జవహర్లాలు నెహ్రూ గారు "పి ఊ" వెళ్లిరి, ఇచ్చట రు౨౦౦౦లను నెహ్రూ గారికిచ్చిరి. నెహ్రూ పండితునికి శనివారము రాత్రి ౮-౩౦ గంటలకు టోంగోలో పెద్ద స్వాగతము జరిగినది.

టోంగో మునిసిపాలిటి అధ్యక్షులు ఇతరులును సినిమాహాలులో నెహ్రూ గారికి స్వాగత మొసంగిరి, పండితుడు వారికి అభినందన మొసంగిరి. ఇద్దరు బర్మా బాలికలు పండితుని మెడలో పూలదండలు వేసిరి.

రంగూన్, మే౧౩

పండిత జవహర్లాలు నెహ్రూ గారు రంగూను నుండి లెట్‌పడానుకరకు ౧౦౦ మైళ్లువెళ్లి వచ్చుచుండగా వేలకొలది వాలంటీర్లు ప్రజలు పసుపులేని భారతీయ బర్మాజాతీయ పతాకములతో స్వాగత మొసంగిరి.

మధ్యతోవలో మానీ, తాయిక్యా, ఓకాను, థోంతే, ఘారావాడీ, అనుపోట్ల అనిరి. రెండు గ్రామాలలో బర్మా బాలికలు పండితుని మెడలో పూలమాలల వేసిరి.

లెట్‌పడానువద్ద పండితుని కారులో కూర్చుండబెట్టి బర్మాగొడుగులతో పురవీధులలో ఊరేగించిరి. బర్మా సంగీతపాటకులు ఘనముగా దివ్యగీతములను జంత్రగానములతో పాడిరి.

వాలంటీర్లు బర్మా భారతీయ జాతీయ పతాకములు ఎగురవేయుటయే గాక సామ్యవాదము చిహ్నములగు ఎర్రజెండాలతో జయజయధ్వానములు చేసిరి.

స్వాగతము

దోబామా జిల్లా మహాసభలో లెట్‌పడాన్ మ్యునిసిపలు సంఘమును, థారావాడి జిల్లా జనులు పండితునకు స్వాగత పత్రములు సమర్పించిరి.

ఇంక ఇండియా ఏలాగునను ఏకమై ఉండదని, బ్రిటిషు ప్రభుత్వము బర్మాను విభజనచేసి దానిని పట్టులో పెట్టుకొనచూచుచున్నారు.

సామ్రాజ్యమహాసభ

లండన్; మే ౧౪:—

సామ్రాజ్యమహాసభ [ఇంపీరియల్ కాన్ఫరెన్సు] యీదినము ఉదయము ౧౧ గంటలకు ఆరంభమయినది.

ఆస్ట్రేలియా ప్రతినిధులు, దక్షిణాఫ్రికా ప్రతినిధులు, ఇండియా ప్రతినిధులు వచ్చిరి.

బ్రిటిషు ప్రధానమంత్రి బాల్డ్విన్ గారిని సమావేశాధ్యక్షునిగా ఎన్నుకొనిరి. బాల్డ్విన్‌గారు సార్వభౌమదంపతుల కభినందనము తెలిపి సార్వభౌముడంపిన సందేశము చదివినతర్వాత యిట్లు చెప్పిరి.

"మనము చర్చింపవలసిన విషయములలో విదేశాంగ వ్యవహారములును, సంరక్షణవిధానములును, ముఖ్యమైనవని మనమందరమును అంగీకరించునదే. ఆరెండువిషయములను మనము చర్చించుటచేత అంతర్జాతీయ వ్యవహారములు కొంత తేరుకొనవచ్చుననియు, సమస్యలను చాలవరకు విడదీయుటకు మన సమాలోచనలు తోడ్పడగలవనియు నేనుతలంచుచున్నాను.

ఇతరసంగతులుకూడ మనము యోచింపవలయును. రాజ్యాంగసమస్యలు, సామ్రాజ్యాంతర్గతభాగముల అన్యోన్యసంబంధములు రాకపోకలసౌకర్యములు, మరికొన్ని సాంకేతికవిషయములుకూడ మనముకలిసి యోచింపవలసియున్నది."

ఈమహాసభలో బర్మా ప్రత్యేకతకు నిదర్శనముగ బర్మా ప్రధానమంత్రి వచ్చియుండెను.

ముసోలినీ హిట్లరుల సమావేశము

బెర్లిన్; మే ౧౪:—

జూన్ మాసాంతములో ముసోలినీగారు జర్మనీకివెళ్లదలచి యున్నారట.

ఇంగ్లండు మంత్రుల మార్పులు

బ్రిటిషుప్రభుత్వమంత్రుల రహస్య సంభాషణలో వారిఅభ్యంతర నిర్మాణవిధానముపట్ల అసమ్మతి ప్రకటితమయినది–

నౌకావాఖను, యితరదేశీయసంస్థలను, సివిలుఉద్యోగస్థులవదుపుట. యుద్ధపుఆఫీసును సోల్జరులవదుపుట యిదియేకారణము–సంస్థలను సివిలు ఉద్యోగులు నేర్పుతో నిర్వహించగలరు–

సివిలుఉద్యోగస్థులు స్థిరబుద్ధులు,వారిఆభ్యాసపద్ధతి వ్యాపారమునకు ఉపయోగపడునది–గనియుద్ధమువల్ల తెలిసినదిసోల్జరులకన్న సివిలు ఉద్యోగస్థులే కార్యముకైనను నిర్వహించుటయందు కౌశలముకలవారుఅని–

సర్ జాన్ సైమను మనకు కొత్తఆర్థికమంత్రిగా స్థిరముగానియమించినట్లు తెలియచేయబడినది–కాని అదివాస్తవముకాదు అసలు నిజము సైమను చాన్సలర్ పదవికి తమకుహక్కు–దని చెప్పుచుండ సైమనుఅపదకిరాదని టోరీల అభిప్రాయము–

సర్ కింగ్సులీవుడ్ చేంబరులేను ముఖ్యస్నేహితుడు–వీరుఆరోగ్యశాఖమంత్రికావచ్చును–మిత్రుసిస్టర్–సందలి పతిపార్లమెంటుసభ్యునికిని ఒకరిద్దరుకౌశలసిపున్నది–

కమ్యూనిజం ఫాసిజం నిరసన

“స్వతంత్రమును పరిపాలించుటమేలు–సరధర్మములుభయావహములు–

రష్యా, జర్మనీ,ఇటలీదేశములలో కోట్లకొలదిప్రజలకు ఉత్సాహము కలిగించుచున్న కమ్యూనిజము,ఫాసిజము యీరెండుమమనకు నిషేధ్యములు“అని తననియోజకవర్గమునద్దకలవుపుచ్చుకొనుచు బాల్డ్విన్ (ప్రధానమంత్రి) మేగ౩౦వ తేదిహితబోధచేసిరి–

విండ్సర్ప్రభువుకు లక్షపౌనుల పెండ్లికట్నము

లండన్: మే ౧౮:–



ఇప్పుడు విండ్సర్ప్రభువకు పెండ్లికట్నముగా బ్రిటిషు రాజకుటుంబము వారు లక్షపౌనుల నొసగనిశ్చయించినట్లు తెలియుచున్నది.

విండ్సర్ ప్రభువు భార్యకన్నముందుగ చనిపోవుట తటస్థించుచో, ఈమొత్తము మీదవచ్చు అదాయమును అయనభార్యబహుమగా అనుభవించును.

విక్టోరియా మహారాణివల్ల సంక్రమించినఆస్తివల్లను, సింహాసనము వదలినతనకు ఇతరఆస్తులను రాజకుటుంబమునకు అప్పగించుటలో జరిగిన ఏర్పాటులవల్లను సాలుకు ౧౫ వేలపౌనులు అయనకు అదాయముచ్చును.

ఈ ౧౫వేలపౌనులఅదాయములోతన జీవితాంతమునవెవరికేమంతె తెలియకవలెనదియు,విండ్సర్ ప్రభు వేస్టయించును ఇష్టమయినచో తనభార్యకే చెందునట్లుగా చేసికొనవచ్చును.



పిల్లలు తరచుగా తమశక్తిమించి పనిచేయుదురు

శిశు ఎల్లప్పుడు అశ్రద్ధగాను అలసినట్లును ఉన్నయెడల అతను శక్తికిమించిన పని చేయుచున్నాడనియును బలహీనుడైనాడని తెలియవలెను. పెరిగిన పిల్లలకంటె పెరుగుచున్న పిల్లలు పరుగెత్తుటలోను ఆటలలోను తమశక్తిని ఎక్కువ ఖర్చుపెట్టెదరు.

హార్లిక్సు ప్రతి ఉదయమునగాని, రాత్రి పరుండబోవునపుడుకాని తప్పక వాడినయెడల, మీబిడ్డలు శరీరపోషణకు తగిన పదార్థముల నన్నిటిని సమకూర్చుచు రుచికరముగానుండి బలమును ఉత్సాహమును యిచ్చును.

ఒక క్షణములో చల్లగాగాని, వేడిగాగాని,గు చియున హార్లిక్సు తయారుచేయవచ్చును. స్టోర్సులోను పోస్టుబాక్సు 2229 కలకత్తాలోను 14 అణాల ఓక్కొలు పంపినదొరకును.



హార్లిక్సు అకలిని వృద్ధిపరచును

సరిహద్దులో అశాంతి

సిమ్లా మే ౧౧

మే ౧౦వ తేదీ ఇండియన్ ఇన్ఫెంట్రీ పటాలము మీద శత్రువులు చీకటిలో తుపాకులు పేల్చిరి. పగలు అక్కడక్కడ చిన్న పోట్లాటలు జరిగినవి. రజమాక్ దళము వాయువ్యము గాపోయి శత్రువులతో కొండటెని వెంటాడెను. వస్తైన జన్నామండి మీరాలీషా పోసనల్లీల కపోయినది.

ఇప్పికీకు ఆగ్నేయకోటలలో ఉండి ప్రభుత్వము మీద వైరము చేయుమని హెచ్చరించుచున్నాడు.

ఆహారపదార్థములు లేకపోవుటచే నానా ప్రాంతములలో ఉన్న శత్రుదళములు పరారియైను. మద్దఖేల్ జిర్గాలనుపిలిచి వారితో సంప్రదించు జిర్గాలందరును స్నేహభావము చూపిరి.

నార్త్ గామవాయువులు, జరిమానాలు, దొంగసొత్తుపమూర్తుగూర్చి చేసినషరతులకు అంగీకరించిరి.

మొత్తము ౫౦ తుపాకులలోను ౪౫తుపాకులు వశముచేసికొనబడెను.

గవర్నరుపిలువనిఅసెంబ్లీసమావేశమును కాంగ్రెసునాయకుడు జరుపుట

నాగపూరు మే ౧౧

సంయుక్తరాష్ట్రపు అసెంబ్లీకాంగ్రెసు పార్టీనాయకులు డా. ఖారేగారు నేటిమధ్యాహ్నము వేంకటేశ నాటకశాలలో అసెంబ్లీ సభ్యుల సమావేశము జరిపిరి. దీనికి ౫౪ మంది సభ్యులు హాజరైరి. వీరిలో ౪౭ గురు కాంగ్రెసు వారు ముగ్గురు ముస్లిములు, ఒకస్వతంత్రహిందువు ఆగ మొత్తము రాష్ట్రీయ శాసనసభాసభ్యుల సంఖ్య ౧౧౨.

డా. ఖారేగారు తాను అసమావేశముజరుపుటకుగల కారణము తెలిపిరి— గవర్నరు తాత్కాలికమంత్రులను నియమించి వెంటనే శాసనసభలను సమావేశపరచవలయునని కోరను ఈమంత్రులనుకత్తెఎంమాత్రలంపుతో అసెంబ్లీసమావేశము వాయిదావేసిరని చెప్పవచ్చునని— అంతకుపూర్వము శ్రీయుగా జి-యస్ గుప్తగారిని స్పీకరుగాను, శ్రీమతి అనసూయాబాయి కాలేగారిని డిప్యూటీస్పీకరుగాను ఎన్నుకొనిరి. పిదపగుప్తగారు కాంగ్రెసుపార్టీవారే గుప్తగారు అధ్యక్షపీఠమలంకరించి, ఈ సమావేశము న్యాయబద్ధముకాకపోయినను, చట్టబద్ధమౌనటుల ఎట్టిశంకయును లేదని తెలిపిరి—గవర్నరు సమావేశపరచుటకు నిరాకరించినందున అధికబలపక్ష నాయకుడట్టి సమావేశముజరుపుట తప్పుకాదనిరి—

తరువాత తాత్కాలికమంత్రులపై ప్రజలకు విశ్వాసము లేదనియును, మెజారిటీ సభ్యులకు వ్యతిరేకముగా పాలించుటు ప్రజాస్వామిక పరిపాలనవిధానమునకు వ్యతిరేకమనియును, తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడెను—

౧. ప్రస్తుతమంత్రుల నలకనుంచుదృష్టితో, అసెంబ్లీని సమావేశపరచకపోవుట మూతనరాజ్యాంగశాసనమునకు కేవలమువ్యతిరేకమనియు, వెంటనే అసెంబ్లీని సమావేశపరచవలయునని గవర్నరును కోరుచును రాష్ట్రములోగల వైరు బలిబ్బందులను అసలు లెక్కచేయనందులకు ప్రభుత్వముయొక్క విధానమును ఖండించుచును తీర్మానములు చేయబడెను—

ఒరిస్సాప్రభుత్వపు కరపత్రములు

కటక్; మే ౧౪:—

ఒరిస్సాప్రభుత్వము తాత్కాలిక మంత్రులను రెండు ములకు నియమింపవలెనని వచ్చినదోతెలియపరచుటకు ఇంగ్లీషు ఒరియాభాషలలో కరపత్రములు పంచిపెట్టిరి. అవ్వవలివిషయములు కెక్లెండునెప్పుచేవే.

జనపనారమిల్లులలో పని జరుగుట

కలకత్తా: మే ౧౧

జనుపనారమిల్లుల సమ్మెలో పనిమానివేసిన ౬౦ జిల్లా ప్రాంతములలో ౧౦,౦౦౦ మంది పనివాండ్రు నేటిఉదయమునుండి పని ప్రారంభించిరి—

సమ్మెపై మిల్లుల సానుభూతి చూపుటకు మానివేసిన ౪ ప్రత్తిమిల్లులలో ఒకటి నేడుపని ప్రారంభించెను—

ముసల్మానులలో కాంగ్రెసుప్రచారము

పాట్నా, మే ౧౪:—

బీహారురాష్ట్రపు కాంగ్రెసుకమిటీవారు సమావేశమై, ముసల్మాను జనసామాన్యములో ప్రచారము చేయుటకు తీర్మానించి, అందులకు ఇద్దరిసభ్యులకు అధికారములిచ్చిరి.

మద్రాసులో భూమిపన్నువిధానము మార్పు

ఉదకమండలి; మే ౧౪:

ప్రభుత్వము, భూమిపన్నువిధానము పరిశీలించుటకు ఒకకమిటీని యేర్పాటుచేసినది. క్రొత్తవిధానములో భూమిపన్ను తగ్గించుటను, పన్నువిధించుటకై అవలంబించెడి పూర్వపుపద్ధతులను తీసివేయుటకును ప్రయత్నించుచున్నారు. ఇదివరకు తగ్గించినపన్నులను అటులే ఉంచెదరు, అవసరములనుబట్టియు, వ్యవసాయపుధరలు పడిపోవుటనుబట్టియు, యిదివరకేపన్ను తగ్గించినభూములపై మరలపన్ను తగ్గింపవలెనన్నచో, అసెంబ్లీఅనుమతి కావలసియుండును.

ఆసఫ్ అలీగారు జిన్నాగారికి చేసినవిజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే ౧౪:—

అసెంబ్లీసభ్యుడు ఆసఫ్అలీగారు, జిన్నాగారికితిరిగి కాంగ్రెసులో చేరమని కోరుచుపెద్దవిజ్ఞాపనము చేసిరి.

"ముస్లింలీగు జమాయతుల్ ఉలేమాయున్ను మునుపటివలె పనచేయుచు చేయుండవచ్చును. కావలసినవారి మతవిషయములను గూర్చి పట్టుదలగా శ్రద్ధపూనవచ్చును. అంతేకు ఏమైనను అభిప్రాయభేదములు వచ్చినచో ఇప్పుడు పామ్యవాదులు పెట్టుకొన్నట్లు ప్రత్యేకసమావేశములు జరుపుకొనవచ్చును—"అని సూచించిరి—

ప్రత్యేకనియోజకవర్గములే భారతదేశ స్వాతంత్ర్యసిద్ధికి ప్రబలనిరోధములు

కాశ్మీరముస్లిం మహాసభాధ్యక్షుని ఉపన్యాసము

పూంచ్ [కాశ్మీర]; మే ౧౪:—

నిదవజమ్మూ, కాశ్మీర ముసల్మానుమహాసభకు అధ్యక్షతవహించి యస్-యమ్. అబ్దుల్లాగారు, సంస్థానములోనేగాక ఇండియా అంతటను అధికసంఖ్యాక, అల్పసంఖ్యాకజాతులకుగల సంబంధము తెలిపి, ప్రత్యేక నియోజకవర్గములు గొప్పవిభేదములు తెచ్చిపెట్టిజాతులను ఏంతసేపును కలియకుండ చేయుచున్నవనిరి—

నియోజకులకు వోటుహక్కు ఉండుట, అందరికీ ఉన్నది. నియోజకవర్గములుండుట ప్రజాస్వామిక పరిపాలన విధానమునకైనను అత్యంతప్రధానమైన అంశములు— మనకొరకుదరు ముస్లిములను దేశీయస్వరాజ్య ఉద్యమములో చేరి, దానికొరకు పాటుపడవలయునని పండితజవహర్లాలు నెహ్రూగారు ఎట్లునిర్ణయించిన అట్లు ముస్లిములు ఆచరించిన బాగుండునని సూచించిరి—

బ్రౌడ్కాస్టింగుయంత్రము పట్టాభిషేకదినమున పాడగుట

లాహోరు; మే ౧౪:—

లాహోరు బ్రాడ్కాస్టింగు స్టేషను లోయున్న ఆకు పట్టాభిషేకము నాడు ఎవరో విరుగగొట్టుటకు ప్రయత్నించిరి. లాహోరు రేడియోస్టేషను యధాస్థితికి వచ్చుటకు యింకను కొంతకాలము పట్టును.

ఆచార్యకృపాలనీగారి ఖండన

అలహాబాదు, మే ౧౪:—

కాంగ్రెసు స్థాయిసంఘకార్యదర్శి ఆచార్యకృపాలనీగారిక్రింది ప్రకటన గావించుచున్నారు.

పంజాబు ముసల్మానులలో ప్రచారము చేయుటకు కాంగ్రెసునిధినుండి ౨ లక్షల ౫౦ వేలు ప్రత్యేకించినట్లు యూనియనిష్టు పార్టీ ప్రధాననాయకులు మియాఁ అహమ్మద్ యార్ ఖాఁ దౌలతానాగారు తెలిపినది అసత్యమని ఖండించిరి—

నిరుద్యోగపరిస్థితిగూర్చి తెల్పుటకు ఇండియాప్రభుత్వ యత్నము

సిమ్లా: మే ౧౪:—

మధ్యతరగతులలోగల నిరుద్యోగమునుగూర్చి పరిపూర్ణమైన లెక్కలు తయారుచేసి, అవి వెంటనే పొందుటకుతగిన ప్రయత్నములు చేయవలయునని ఇండియాప్రభుత్వము, రాష్ట్రీయ ప్రభుత్వములకు ఉత్తరువుచేసెను— దీనికిముఖ్యమైన సాధనము నిరుద్యోగులసంఖ్య తెలుసుకొనుటకంటె ఉద్యోగులసంఖ్య తెలిసికొనుటయే ఉచితమైనవిధానము— ఈ లెక్కలు తయారుచేయుటకు కావలసినచట్టములు ప్రభుత్వములు చేయును.

బొంబాయి మంత్రులపై అవిశ్వాసప్రకటన గవర్నరుకు తెలియజేయబడుట

బొంబాయి, మే ౧౪:—

బొంబాయి అసెంబ్లీ కాంగ్రెసుపార్టీనాయకులగు బి.జి. ఖేర్ గారు గవర్నరుకు ప్రస్తుతమంత్రులపై విశ్వాసరాహిత్యము తెలుపు ముతేఖను ౧౦౬ మంది సంతకములు చేయించి పంపిరి.

చైనా పోలీసులకు అంతర్జాతీయ రక్షకభటులకు సంఘర్షణ

షాంగ్‌హై మే౧౩:

(బ్రిటిష్‌వారి యాజమాన్యములో నుండుతో ఫ్యాక్టరీలో సమ్మెను ప్రతిఘటించుచునపుడు చైనా పోలీసులకును, అంతర్జాతీయరక్షకభటులకును, అరగంటసేపుసంఘర్షణఏర్పడినది— ఆరుగురు బ్రిటనులును, ఆరుగురు సిక్కులును గాయములుతగిలి ఆసుపత్రికి కొనిపోబడిరి—

ఖాదీ ధరింపనివారి భిక్ష వలదు

వైష్ణవస్వామి దీక్ష

భారతదేశమందంతటను వైష్ణవులలో గొప్పగౌరవముగల వైష్ణవగురుమహారాజుగారు కాశీనుండి గ్రామసంచారము చేయుచు బెంగుళూరు చేరి, అక్కడఉపన్యసించుచు, "మీరందరు ఖద్దరుధరింపక తీరని సూచన. నాకైనను మిల్లు గుడ్డకట్టుకొనిమీరుసావద్దకు రావలదు— రాష్ట్రప్రచారమునుండి ఖాదీధరింపనివార్వెడి దేయుభిక్షను నేనుస్వీకరించుటలేదని నేనిక్కో ప్రతిజ్ఞ చేయుచున్నాను."అని చెప్పిరి—

విమానములో రెండవజార్జి నాణెము ఖననము చేయుట

డబ్లిన్, మే౧౬

"సెయింట్ వెన్సెస్లాస్" అను విమానములో నుండిన రెండవజార్జిలోహప్రతిమను, అక్కడము పలు యాదృచ్ఛికముగ దినము ఖననము చేసిరి—

౧౯౩౭ సంవత్సరము నవంబరు ౧౭వ తేదీ నాడు ఇదివిగ్రహము పై బాంబులు వేసియుండిరి. అప్పుడే కొంతభాగము విరిగిపడిపోయినదెను— అదిమొదలు పయత్నము, ఈసారి విగ్రహము క్రింద గోయిలోడి, బొరియలో తుపాకిమందుపోసి నిప్పుఅంటించినట్లున్నది—

పోలీసువారు సోదాలుచేయగా కొన్ని గుప్తములు, కొంత తుపాకిమందును కనుగొనిరి—

శ్రీలంకందు పుష్పములకు బలి నిషేధము

శ్రీలంకలో పుష్పములకు బలి కూడదు, పుష్పించబడువులు సాలుకి గా కహా బావే శ్రీ వైనవహో, మూటకరం ఏ దేవత నునుని కనుట వెళ్ళినానుట తూగుడు. వారు శ్రీ మందుగా అడో నులంగాబోస్నులు వా శ్రీమే తూగిను. (సెయి లీసువర పత్రికనుండి)—

అవశేషమైనవాయి

"జమీందార్లుండాల్సిన అవసరమేముంది? పేదరైతులరక్తం పీల్చుతూంటప్పు చేసేదేమిటి?" అన్నాను—

"అప్పుడీ పెద్దభూములన్నీ బాక్సలంటా రాండీ?"

"చాలామంది సంతోషంగానే యిచ్చివేస్తారు— లాటా యిక్కవిసాళ్లదగ్గర బాకోస్వాత్వే స్తాం— మేమైతే సిగ్గింగానేవ్రాస్తాం— స్వరాజ్యంరాగానే మాభూములన్నీ రైతులకిదానంచేస్తాం—"

—తరువాత్రొల్లాగా నాదగ్గరకిజరిగి కొత్తాస్తూ "స్వామీ! యిక్కడే జమీందార్లు యమబాధలుపెడుతుంటారు— నాకుమీయిస్టేటులో కొద్దిగా భూమి యిప్పిస్తేతమసేవజేస్తూ అక్కడేపడివుంటాను" అన్నాడతను—

"ప్రస్తుతం నాకట్టిఅధికారం యేమిలేదు— అధికారంకలిగినప్పుడు మొదలుతప్పకుండా నిన్ను జ్ఞాపకంచుకుంటాను— నీకు డ్రైవరుపనినేర్పించి నాకొరకుమీదే వుంచుకుంటాను"అని జవాబుచెప్పాను— అతడుచాలా సంతోషంగా వెళ్లాడు— అరోజురాత్రిఅతడు బాగాతాగిభార్యనుదెబ్బలు కొట్టాడంటారు— పూర్ణోపప్రకుల తోపోట్లాడాడటకూడా—

౫

యూనివర్సిటీగా కలఫులుగటచినై— మేముఫల్లీ అలహాబాదువెళ్లడానికి ప్రయాణంకట్టాం— పూర్పోళ్లవాళ్లంతా కొంతదూరం మమ్మల్ని సాగదోలడానికివచ్చారు— నేను డ్రైవరుగాపెట్టుకుంటానన్న వైలుమాత్రం స్టేషనుదాకావచ్చాడు— నేనుచాలా శాంతాపటించాను— ప్రతివాళ్లకీనన్నుమాస్తే గౌరవాద్యేర్పడ్డది— వెళ్లేటప్పుడునాకర్లకిబాగా యిచ్చామిద్దామనుకున్నానుకొని సామర్థ్యమేది? రూపాయిలను టిక్కట్టున్నేమాదగ్గర— కాని బండిలో జాగాలేకుండా నిండివున్నారుజనం— నవాంత్రులకు వెళ్లివస్తున్నారంతా— సెకండుక్లాసులో మన్యాగింజపెట్టేసందులేదన్నట్టున్నది— ఇంటరులో మరీఅఘోరంగావుంది— అడిశాప్పితేత్తకి అరోజుబండిలేకపోవడంవల్ల మేమువెళ్లక విధిలేకపోయింది— నానా యిబ్బందిపడి గొల్లాగైతేనేం మూడోక్లాసులో కొద్దిగాసందు చేసుకున్నాం— అక్కడకూడా మాదగ్గరావనిచేసింది కాని దాన్లోకూర్చోడం నాకు అసహ్యంగావుంది— వచ్చేఅప్పుడుమాయిగా పడుకునివచ్చాం— యిప్పుడీలాముడుచుకొని కూర్చోవడం బాగనిపించలేదు— మొసలడానికికూడా సందులేదు—

ఆబండిలో చదువుకున్నవాళ్లుకూడా వున్నారు— కొంతమంది మన బ్రిటిషుగవర్నమెంటు నిశ్లాఘిస్తున్నారు—

"బ్రిటిషుప్రభుత్వంలో యేమిన్యాయమండీ చిన్నాపెద్దలంతా సమానమే— రాజాగారయినాసరే న్యాయవిరుద్ధంగాజేశారంటే కోర్టుకెక్కాల్సిందే" అన్నాడొకమహాశయుడు—

"న్యాయవిరుద్ధమేమిటి! రాజాగారిమీదకూడా దావావేసి డిగ్రీపొందొచ్చు" అన్నాడింకో సజ్జనుడు—

ఒకప్రయాణికుడి మాటపెట్టుకోడానికి జాగాలేక పెఫ్పుకట్టుకొనివున్నాడు— అందువల్లఅతను ప్రయాసపడుతూ మధ్యమధ్య గేటుదగ్గరికి వచ్చి కొంచెంనిలుచునేవాడు— నేను గేటుదగ్గరేకూర్చునివున్నాను— అతనువచ్చి నిలుచున్నప్పుడల్లా అమూట నాముఖానికి యెదురుగుంటూ వుంది— నాకోపమొచ్చింది— అసలుగాలిఅవడమే తక్కువగావుంది— దాన్లోఅతడు మూటిమాటికి దానుంపునిలోచ్చిని మూటనోనాముఖానికి రాయడంచాలా అసహ్యంగాతోచింది— కొంచెం ఓపికపట్టాను తరువాత క్రోధంపట్టలేకపోయాను— అతన్నలాజెనక్కినెట్టి రెండులెంపలు వాయించాను చాటంగా—

అతనుకళ్లెర్రజేసి "ఎందుకొట్టడాలు బాబు! నేనుకూడా చార్జియిచ్చాను" అన్నాడు—

నేను లేచితిరిగి నాలుగువాయించా—

బండిలోవున్న వాళ్లంతా నాలుగుపైవులనుండి నామీదకి తుపానులాగా లేచారు—

"అంతసుకుమారుడివైతే ఫస్టుక్లాసులోకూర్చోలేకపోయావా!" అన్నాడొకడు—

పెద్దవాడైతే తనయింటికిపెద్ద— వన్నలాకొట్టేచూయించేవాణ్ణి—

"అతనేమిచెప్పుకేశాడు. పాపం! బండిలో శ్వాస ఆడక కొంచెం గాలిపీల్చడానికి గేటుదగ్గరికివచ్చాడుకొట్టాలా— యింతక్రోధమా! జమీందార్లైతేమాత్రం మనుష్యులుకారా!!"

"మీరెప్పటినుండీ శ్లాఘిస్తూవున్న బ్రిటిషుగవర్నమెంటుప్రభావం—"

ఒక్కరే "What an idiot you are bir" అనియన్ను యింగ్లీషులో మందలించాడు—

నామత్తుఅప్పుడే దిగుతూన్నట్టుగా తోచిందినాకు—

"హిందీమానసరోవరము" నుండిఅనువాదము

అనువాదకుడు

డి—వి— హనుమంతరావు

—

కావలెను

అనుభవజ్ఞులగు మేస్త్రీలు, ఓవర్సీరు, మున్షీ

మున్షీఆంగ్లేయమెరిగినయెడల ప్రాముఖ్యతగలదు

విజ్ఞప్తులవెంట తమ యోగ్యతాపత్రములు పంపవలెను

హైదరాబాదు మార్బుల్ వర్క్సు

కోచ ఫనీజంగు రిసాలె అబ్దుల్లా హైద్రాబాదు-దక్కను.

Saba & Co



డోంగ్రే గారి

బాలామృతము

బలహీనులైన

బిడ్డలకుపుష్టినిచ్చును

అన్నిచోట్లా దొరకుతుంది.

బొంబే మ్యూచుయల్

లైఫ్ ఆష్యూరెన్సు సొసైటీ లిమిటెడ్

పురాతనమైన భీమాసంస్థ

1871 సం- స్థాపితము. 65 సంవత్సరముల అనుభవము

హెడ్డాఫీసు బొంబాయి

పరస్పరసహాయ పూర్తి స్వదేశీసంస్థ

స్వయం వ్యక్తమైన అంకెలు

సం	వచ్చిన వ్యాపారము	నడచుచున్న పాలసీలు	ఆదాయము	1000కి బోనస్ పూర్తి జీవిత · ఎండో
1927	19,60,000.	50,61 000	10,25,000	26
1930	72,87,000	1,23,00,000	15,00 000	26
1933	1,62,53,000	3,14,60 000	37,45,000	26
1936	2,51,25,000	7,00,60,000	87,00.000	26

క్రిందటిసంవత్సరము పూర్తిజేసిన వ్యాపారము

రూ 301,00,000.

స్థానికముగా తెలుగు జీవిత కమీషనుమీద ఏజంట్లు కావలయును. స్వయముగా విచారింపుడు

చీఫ్ ఏజంట్లు. ఎస్. ఆనంద్ అండ్ కో॥

౨౦ సుల్తాన్‌బజారు హైదరాబాదు.

మరువకుడు!! ముఖ్యమైనవిషయము!!

మనవి

1. వి. పి. ఆర్డర్లు యిచ్చువారు తమపేరు, గ్రామముపేరు, పోస్టాఫీసుపేరు, తాలూకా, జిల్లాలనువివరముగా వ్రాయవలెను. లేనిచో వారి ఆర్డర్లు పంపబడవు.

2. కోరినవారికి కేటలాగు ఉచితముగా పంపబడును.

3 రు 1-0-0 లోపుగా ఖరీదుగల పుస్తకములకు ఆర్డరిచ్చువారు పోస్టేజీతోసహా మణియార్డరుద్వారా పంపిన, పుస్తకములు బుక్‌పోస్టుగాపంపబడును.

4. ఉపాధ్యాయులకు భారీగా ఆర్డరిచ్చు వర్తకులకు విరివిగా మాపుస్తకములపై కమీషను యివ్వబడును.

మావద్ద అన్నిరకముల పుస్తకములు దొరకగలవు.

వేంకట్రామా అండుకో,

మార్కెట్టువీధి, సికింద్రాబాదు-దక్కను.

జాగ్రతగల ప్రయాణికుడు బాధ్యతనువహింపడు

ప్రయాణముచేయునప్పుడు రొక్కమును వెంటనుంచుకొనుట బాధాకరమును అపాయకరమునై యున్నది. నిర్విచారముగా ప్రయాణము చేయదలచినయెడల

సెంట్రల యొక్క

ట్రావెలర్సు చెక్కులను ఉపయోగింపుడు

అవి:—

1. నష్టముకలుగకుండ కాపాడును.
2. రొక్కముకంటె సులభముగా తీసికొనిపోవచ్చును.
3. 25,50,100 రూపాయిలు మొత్తములలోదొరకును.
4. హెడ్డాఫీసులోను ముఖ్యమైన బ్రాంచిలలోను దొరకును. ఏబ్రాంచిలోనైనను నే ఆఫీసులోనైనను నగదు యివ్వబడును.

[illegible]

...౨౯ సంవత్సరము 1929 సంవత్సరమునుండి 31 ... 13 ... 11, 47...

[illegible]

[illegible]

మాదిరాజు ... [illegible]

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the leading Telugu Newspaper of H.E.H. The Nizam's Dominions.

Vol. 12. | Thursday 20—5—1937 | No. 4

(ప్రాచీన నాట్యకళ)

రసములు

—శ్రీ గజపతిరాయ వర్మ టి గారు

[పూర్వభాగము—చూ. కృష్ణాపత్రిక 4-4-36-36-5-36]

[illegible]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor K. Balakrishna Reddy